# కాంగ్రెస్‌ను నమ్మవద్దు.. ఆగం కావద్దు

- బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటేస్తే పథకాలు బందయితయ్
- కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష
- కారు గుర్తుకే ఓటేసి ఆశీర్వదించండి
- వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం



కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో వృద్ధులను ఆప్యాయంగా పలుకరిస్తూ కారు గుర్తుకే ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, సీనియర్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి

కోనరావుపేట, నవంబర్ 4: 'ఆరు గ్యారంటీలంటూ కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి ఆగం కావద్దు. బీజేపీ, కాంగ్రెస్‌తో రాష్ట్రానికి ఒరిగిందేమీలేదు. ఆ రెండు పార్టీలు దొందుదొందే. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రానికి కేసీఆరే శ్రీరామరక్ష' అని వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు స్పష్టం చేశారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి, వెంకట్రావుపేట, శివంగాళపల్లి, ఏగ్లాస్‌పూర్, కోనరావుపేట గ్రామాల్లో శనివారం జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో ఇంటింటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరుతున్నాయని గుర్తు చేశారు. మన రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్తున్నదన్నారు. సాగు, తాగునీరందిస్తూ కష్టాలను తీర్చారన్నారు. ఇప్పటికే కోనరావుపేటలోని మల్కపేట రిజర్వాయర్ ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయిందని చెప్పారు. అక్కడి నుంచి మూలవాగు జీవనదిగా మారడానికి ₹166కోట్లతో నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టుకు లిఫ్ట్ పనులు పూర్తయినట్లు చెప్పారు. ఈ పనులన్నీ మీ కండ్ల ముందే కనిపిస్తున్నాయని గుర్తు చేశారు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగాలంటే కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలని కోరారు. కంటితడిపెడుతూ.. కళ్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ నాయకులను నమ్మితే గోస పడుతామన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటేయాలని కోరారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరించడంతోపాటు అభివృద్ధి పనులు చేసేందుకు మల్కపేట బిడ్డగా మీ వెంటే ఉంటానని మాటఇచ్చారు.

### కారుకు జై కొట్టిన కుల సంఘాలు

కేసీఆర్ సర్కారుకు ఓటు వేస్తామని మహిళలు, కులసంఘాల సభ్యులు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. నిమ్మపల్లి, గొల్లపల్లి గ్రామస్తులు 'మా మద్దతు చల్మెడకే' అంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. వెంకట్రావుపేటలో గౌడ, రజక సంఘాల నాయకులు తమ ఓటు కారు గుర్తుకేనంటూ స్పష్టం చేశారు. అలాగే వెంకట్రావుపేటలో పల్లం లక్ష్మణ్ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను చల్మెడ పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇక్కడ ఎంపీపీ ఎదురు గట్ల చంద్రయ్యగౌడ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య, పీఏసీఎస్ చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ గోగు ప్రతాపరెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, సర్పంచులు మంతెన సంతోష్, కదిరె శ్రీనివాస్, శివంగాళ ఎల్లయ్య, దండు ఎల్లవ్వ, పోకల రేఖ, ఆరె లత, రాములునాయక్, ఎంపీటీసీ గోగు భారత, యువజన విభాగం మండలాధ్యక్షుడు ముష్కం జీవన్‌గౌడ్, ఉపసర్పంచులు దొంతరవేని శ్రీనివాస్, దండు శ్రీనివాస్, సీనియర్ నేత న్యాలకొండ రాఘవరెడ్డి, గ్రామాధ్యక్షుడు తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.



కోనరావుపేట మండలం వెంకట్రావుపేటలో చల్మెడ ప్రచారానికి హాజరైన గ్రామస్తులు

# బీజేపీకి బిగ్‌షాక్

- గులాబీ పార్టీలోకి బీజేపీ దళితమోర్చా సిరిసిల్ల పట్టణాధ్యక్షుడు
- ఆయన వెంటే 200 మంది కార్యకర్తలు చేరిక
- సిరిసిల్లలో కండువాకప్పి ఆహ్వానించిన బీఆర్ఎస్ శ్రేణులు



బీజేపీ నేత పవీణ్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పట్టణాధ్యక్షుడు చక్రపాణి, పక్కన జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి , సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్

సిరిసిల్ల టౌన్, నవంబర్ 4: సిరిసిల్లలో బీజేపీకి బిగ్‌షాక్ తగిలింది. శనివారం స్థానిక తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ దళితమోర్చా పట్టణాధ్యక్షుడు పెరుమాండ్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో 200మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేటీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని చూసి పెరుమాండ్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో స్థానిక 26వ వార్డుకు చెందిన 200మంది బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లోకి చేరినట్లు తెలిపారు. తొమ్మిదిన్నర ఏండ్ల బీఆర్ఎస్ హయాంలో సిరిసిల్ల పట్టణం అద్భుతమైన ప్రగతి సాధించిందన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి రాష్ట్రానికే తలమానికంగా నిలిచిపోయిం దన్నారు. సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరాయన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే.. రామన్నకు భారీ మెజార్టీతో ఖాయమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో కష్టపడిన నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కేటీఆర్‌కు భారీ మెజార్టీ అందించేందుకు ప్రతి కార్యకర్తా సైనికుడిగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, పట్టణ కార్యదర్శి మ్యాన రవి, ఉపాధ్యక్షుడు సత్తార్, దిడ్డి శ్రీనివాస్, నాయకులు అన్నల్‌దాస్ వేణు, రాగుల జగన్, కంసాల మల్లేశం, కనకయ్య పాల్గొన్నారు.

# రామన్నకు లక్ష మెజార్టీ రావాలె..

- కేసీఆరే మూడోసారి సీఎం కావాలె..
- మల్లాపూర్‌లో తీగల ఎల్లమ్మకు ముడుపులు కట్టి.. పూజలు చేసిన బీఆర్ఎస్ శ్రేణులు



ఆలయంలో ముడుపు కట్టి పూజలు చేస్తున్న ఎంపీపీ మానస, ఏఎంసీ చైర్‌పర్సన్ సరస్వతి, రాజు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 4: కేసీఆరే మూడోసారి సీఎం కావాలని, మంత్రి కేటీఆర్‌కు లక్షకు పైగా మెజార్టీ రావాలంటూ.. తంగళ్లపల్లి మండలం మల్లాపూర్‌లోని తీగల ఎల్లమ్మ ఆలయంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ముడుపులు కట్టి, పూజలు చేశారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రా వాలని, కేటీఆర్‌కు భారీ మెజార్టీ రావాలని పూజ లు చేశారు. జై కేసీఆర్.. జై కేటీఆర్.. జై తెలంగాణ.. అంటూ నినదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు పడిగెల రాజు, పుర్మాణి రాంలింగారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, సర్పంచులు పరశురాములు, నకీర్తి బాలమల్లు, ఎంపీటీసీలు గుగ్గిళ్ల లావణ్య, కోడి అంతయ్య, గుగ్గిళ్ల అంజనేయులుగౌడ్, సురువు వెంకట్, రవీందర్‌రావు, రమణారావు, భూపతిరావు, రాంచందర్‌రావు, రాజిరెడ్డి, శ్రీకాంత్‌రావు, సురేశ్, ముత్యంరెడ్డి, రామచంద్రం పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి కేటీఆర్

- మమేకమయ్యేందుకు సమ్మేళనం
- సభను విజయవంతం చేయాలి
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 4: తన ఆలోచన, ఆచరణతీరుతో యువతకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ఫూర్తిగా నిలుస్తున్నారని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండూరి మాట్లాడారు. ఈ నెల 6న కేటీఆర్ యువకులతో మమేకం అయ్యేందుకు గానూ ఆత్మీయ సమ్మేళన సభకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల యువకులు సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కేటీఆర్ ఆలోచనలను యువకుల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రానున్న తరానికి నాయకత్వం ఎలా ఉండాలో చేసి చూపించిన నాయకుడి ఆలోచనలను పంచుకునేందుకు భారీగా హాజరుకావాలన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, యూత్‌వింగ్ నేతలు సంతోష్, లక్ష్మణ్, చందనం శివ, అనిల్ ఉన్నారు.



ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, పక్కన జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టీపీటీడీసీచైర్మన్ గూడూరి ప్రవీణ్, రాష్ట్ర నేత నర్సింగరావు

# బీడీ కార్మికుల ఆనందహేళ



తంగళ్లపల్లిలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న బీడీ కార్మికులు, నాయకులు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 4: అర్హులందరికీ రూ.3,016పింఛన్ అందిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో బీడీ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీడీ కంపెనీ భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తామన్నారు. ఇక్కడ బీఆర్‌టీయూ నాయకులు కొక్కుల ప్రసాద్, జిందం మల్లేశం, సీనియర్ నేతలు వెంగళ వెంకటేశం, బీడీ కార్మికులు ఉన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ రావాలి

- రాష్ట్ర యువ నేత, ఓయూ జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్
- పట్టణ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం

వేములవాడ, నవంబర్ 4: అభివృద్ధి కొంతపుంతలు తొక్కాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి రావాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు, ఓయూ జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ కోరారు. శనివారం ఆయన వేములవాడలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును 50వేల మెజార్టీతో విద్యావంతులు, యువకులు, ప్రజలందరూ ముక్తకంఠంతో గెలిపించాలని కోరారు. జిల్లాకో వైద్య కళాశాల, కేజీ టూ పీజీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను కేసీఆర్ సర్కారు అందిస్తున్నదని చెప్పారు. అన్ని విభాగాల్లో అనేక ఉద్యోగాలు కల్పించి, యువతకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజలందరూ మరోసారి అభివృద్ధికి పట్టంకట్టాలని, లక్ష్మీనరసింహారావు గెలుపుతో నియోజకవర్గానికి బంగారు బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ ఫౌండర్ జేఏసీ చైర్మన్ చెన్నమల్ల చైతన్య, డాక్టర్ అందె కృష్ణ, ఓయూ జేఏసీ నాయకులు శేవూరి ప్రణయ్, గడ్డమీది రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



వేములవాడలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న రాష్ట్ర యువ నేత, ఓయూ జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్